# All Rights Reserved.

Checked 1965

This book is registered under the Copyright Act, 1912. Copyrighl by D. K. Krishnamacharlu & Bros., Bellary. This book is fully protected by an Indian and foreign Copyright. No one will be permitted to reproduce this book in whole or in part or translate it into any other language or stage it withont permission or offer it for sale. A substantial copy of words, ideas contained herein constitutes an infringement of a Copyright and notice is hereby given that a suit will be filed in every case of infringement.

1969 ఈ పుస్తకము 1912-సం॥రం కాపీరైటు అక్టు ప్రకారము రిజిష్టరు చేయబడినది. బళ్ళారి డి. కె. కృష్ణమాచార్యులునువారి తమ్ముల్లును కాపీరైటు హక్కుదార్లు ఈ పుస్తకము ఇండియా కాపీరైటు చేతను పరకీయమైన కాపీరైటు చేతను సురక్షితమైనది. ఎవరుగాని ఈ పుస్తకము సంపూర్ణముగాఁగాని యిందొక భాగముగాని తాము వేరు ప్రకటించుటకును, మఱియొక భాషయందు భాషాంతరీకరించుటకును. క్రయమునకిచ్చుటకును, ఉత్తరవులేకనే ప్రదర్శించుటకును హక్కు యివ్వబడదు. ఇందుగల పదములుగాని, భావములుగాని, ఏమాత్రమయిన కాపీ చేసినయెడల అది కాపీరైటు నుల్లంఘించినట్లగును. అట్టివారు దావాకు పాత్రులగుదురు.

డి. కె. కృష్ణమాచార్యులు బ్రదర్సు,

కాపీరైటు హక్కుదారులు.

# పూర్వరంగము.

## ద్వితీయప్రకరణము-సరయూతటము.

---

[ప్రవేశము: దశరథుఁడు-ధనుర్బాణధారియై.]

దశ—ఇన్న[illegible]లు అభ్యాసము చెప్పినను మఱువలేదుగదా? అప్పుడే నాలుగు గజముల రెండు [illegible]

(లోపల "బుడబుడ" యనిధ్వని)

ఆహా! మఱియొకగజము జలముద్రావుచప్పుడువినఁబడినది. ఇదెవచ్చెను. (బాణము వేయును.

(లోపల "హా! నారాయణ! హా! నారాయణ!" అనుధ్వని)

అయ్యో! ఏమిది! హా నారాయణ యనునార్తరావమువినవచ్చె!

(పోయిచూడఁగా నక్కడ యజ్ఞదత్తుఁడను తాపసపుత్రుఁడు పడియుండును.)

యజ్ఞ—హా! నారాయణ! నారాయణ! పండుముసళ్ళ వాజననీజనకుల నింకెవ్వరరయునారు?

దశ—హా! శ్రీహరీ!—(మూర్ఛిల్లును)

బ్రా—ఎవరయ్యా యిక్కడ? మరణవేదనమున కోర్వఁజాలకున్నాను. నాయెదనాటిన బాణమునుతప్పించువారు లేరా? మాజననీజనకులయొద్దకు నన్నెవరైనంగొనిపోరే.

దశ—బ్రాహ్మణోత్తమా! అరయక నీప్రాణమున కెక్కువెట్టిన దుర్జాతుఁడ నేనే. వలసిన శాపమొసంగుము.

క॥ పాపాత్ముఁడనై యరయక
యీపాటోదపంగనిన్ను హింసించితినీ
శాపముపాలొనరింపుమ
హాపాయముగలుగఁగా ధరామరతనయా॥

తా—ఏమిసౌఖ్యమని మేమీప్రాణములధరింతుము. కాంతా! [illegible] లిప్పుడే యంత్యాక్రాంతములగు నట్లున్నది.

శ్రీ—నాథా! నాకునట్లయయున నేమృతిఁబొందుటవఱకు [illegible] ములు.

తా—రాజేంద్రా! కడుపుణ్యమగును మావాఁడేమనెను చెప్పుమా [illegible] దవచ్చెదము.

దళ—నన్ను క్షమింపుఁడు. నాకోరికయేదైన మీరొనరింపకున్న [illegible] జెప్పను

తా—రాజాధమా! ఇట్టికటికి బుద్ధిదగునా? మానోటికడిదిన [illegible] ధు మాకొమారుఁ డెగటార్చి క్షణార్ధమునఁ జావనున్న తలిదండ్రుల [illegible] నొనరింపవా?

మానిని॥

భూపకులాధమ మావగు ముద్దులపుత్రు [illegible] పతివా!
పాపము చాలకమాసుతుమాటలఁబల్కవె [illegible] యమానపమా
తాపము చేనడలొందికలంగెఁ సుతాను [illegible] చెప్పుదవచ్చెదమో
యాపగిదిన్మరణంబుననాతఁడు సుతాను [illegible] చావుమికక్కన్

శతవృద్ధులమై మేమేకపుత్రవిషయమై [illegible] ! పుత్రా" యని యఱచి చచ్చెదమా యట్టి ప్రాప్తిమె నీకుఁగలుఁగుఁ [illegible]

దళ—వాచంయమివర్యా! నాఘోరపాపమునకు [illegible] మెక్కడి కేగుదును? అయ్యో! మీకరుణ యెంతని వచింపవచ్చును [illegible] నుండి యున్న వివాహముల్లైయు నెన్నిపూజావ్రతాదులనొనర్చినను, పుత్రుల [illegible] "పుత్రుఁడో పుత్రుఁడ" నియేకరువున్న నాకు మీశాపవ్యాజమునఁ [illegible] కలిగెనుగదే. నాచేసుకృతము నీజన్మమునఁ దీర్పలేక చచ్చినరకములపాలగు [illegible]

ఉ॥ ఎన్నఁగరానిపాపమున కీక్రియ శాప [illegible] ం।
పన్నుగఁ జేయ [illegible] రపత్యపి [illegible] తురే।
మన్ననఁ దాపసోత్తములమానస మానవనీత [illegible] ం।
చున్నటి బల్కుపల్కులిటు [illegible] యెడన్॥

ఇప్పుడు నిశ్శంకముగ [illegible] కడమాట వచించెదను. దుష్కర్మండనైన నను నిర్దగ్ధునిఁగాఁ జేయకుండఁ దయామయులుగాఁ మిమ్ము వేఁడుకొనినాఁడు. ఇదియే యతనిమాట. ఎంతటిదయాళుడో.

తా—శ్రీ— } హా! కుమారా! కరుణాకరా!
తా— } (దత్తురు)

దళ—హా! దైవమా! (అని మూర్ఛిల్లును) (యవనిక పడును)

దశరథ
కౌసల్య
సుమిత్ర } హా! మాభాగధేయము, మా జీవరత్నము పోయె. (మూర్ఛిల్లుదురు)

[ ప్రవేశము: పౌరులు—(ఆయుధ-పౌరక మొదలైనవానితో-విధవము]

అనుబంధము 32

పౌరులు—ఆదుర్జాతి కైకయేది? ఆపలుగాకి మంథరముండ యెక్కడ? ఆ యవివేకి దశరథుఁడేఁడి?

కౌస—పౌరులారా! ఏమి యిట్లువచ్చితిరి?

పౌరు—ఆ మంథర విధవయేది? పలుగాకి కైకయేది? అడచెదము. పొడిచెదము. తాఁతఁ గొట్టెదము. గుండువేసెదము. పౌరకతోఁ గొట్టెదము.

దశ—పౌరులారా! ఆఘోరపాపుఁడ నిందేయున్నాను.

పౌర—మొత్తు-తన్ను-కొట్టు-చంపు.

1. పౌర—ఈ రాజు నేమిచేసి యేమిప్రయోజనము? వరములిచ్చి మిడుకుచున్నాఁడు. కైకను మంథరను బట్టుదము.

2. పౌర—ఏరీ! ఎకీ! వెదకుదము. పట్టుదము. నఱకుదము.

1. పౌర—ఓరీ! ఈఁగదిలోనికిఁబోయి తలుపులు వేసికొనియున్నారు.

పౌరు—వాకిళ్లు పగులఁగొట్టుఁడు. గోడలు పడఁద్రోయుఁడు. (కలకలము చేయుదురు)

1. పౌర—రావురా యీవాకిండ్లు?

2. పౌర—ఆయింటికట్లనే యగ్గిపెట్టుఁడు. దగ్ధమైపోవనీ.

1. పౌర—ఇంటిలో నగ్ని యెందున్నదో వెదకుఁడు. వెదకుఁడు.

కౌస—పౌరులారా! ఇట్టి యరాజకమా? దండించువారెవరు లేరా?

పౌర—రాముఁడు పోయినపిదప మాకు రాజెవ్వఁడు. మాటలాడకుము. చిక్కినవారిఁ జంపుదుము. చావఁగొట్టుదుము.

1. పౌర—కొట్టుఁడు. కొట్టుఁడు ఎవ్వరైయైన నేమి? ఎవ్వరైన నేమి?

పునః ప్రవేశము: లక్ష్మణుఁడు—(శీఘ్రముగ.)

లక్ష్మ—పౌరులారా! ఇందేమి చేయుచున్నారు?

పౌరు—ఇదిగో! యగ్ని-ఈయింటికగ్గి పెట్టుచున్నాము.

కవిరాజవిరాజితము.

సరయువుపొంతనొకానొక రాతిరి సామజబుద్ధి ధరాసురునా
శరమునఁజంపితి దాని నెఱింగి వెసన్ దలిదండ్రులుచచ్చిరి దు
స్తరమగుపుత్రవియోగముగాంచి సుతాసుత యంచుఁదపించుమదు
ర్త్సరణమునొందుమటంచు శపించిరి మానునె తాపసశాపములన్॥

కౌస — నాథా! నీకలవరపుమాటలలో నే నిన్ననే యీపాపవృత్తాంతము వింటిమి.

దస — వింటిరా! ఆశాపఫలమనుభవింపక తీఱునా? ఇఁకఁగొన్నిగడియలకే నాయంత్యమున్నట్లున్నది.

వసి — ఇట్లేలందువు? నీకంటెఁగష్టము లనుభవించిన వారులేరా? ఇదిగో! కైకేయి వచ్చుచున్నది. ఊరార్పుము.

[ప్ర: కైక — (దీనభావమున)].

కైక — హా! నాథా! నన్నేలయిట్లు నిరాదరణచేసెదవు? నేనెట్లు భరింపఁగలను.

దశ — హా! హా! కైకా! కైకా! అయ్యో! కుమారా! రామా! (మోముద్రిప్పి) నిన్నెట్టియిడుమలపాలు చేసితిని. నీకుఁ బగదాయనైతి. మృత్యుదేవతకు వరము లిచ్చితి. నీపాలి యమకింకరుఁడనైతి.

స్రగ్ధర.

నాకేలాదక్కె నాయున్నతగుణమణి నానవ్యకందర్పుఁడయ్యో
కీకారణ్యంబులం జిక్కితివె తనయ నీకీడు చింతించినిన్నున్
బోకార్పంగంటి నెంతోపాగిలితి నిఁక నేఁ బోయెద న్నిన్నుఁ జూడన్
గైకానీకైకదా నాకలుషహరుని నాకామునిం గోలుపోతిన్

అయ్యో! ఇట్లవునని యెఱుఁగఁగదా! అక్కటక్కటా! నామరణమువేళ నాముద్దుబిడ్డఁడు, నామోహపుఁబట్టి, నాకులభూషణుఁడు, నామన్మథమన్మథుఁడు, నావేలుపుమొదవు, నాపూర్ణచంద్రుఁడు, నావంశాభరణము, నాతరుణార్కుఁడు, నానోముఫలము, ననుగన్నతండ్రి, నాధనము, నానిధానము, నాశిఖరము నాచూళికాభరణము, నాకమనీయావర్ణనము, నాచింతామణి, నాదైవము, నాసుకృతవిశేషము, నాజీవరత్నము, నాయనుంగుపాపఁడు నాచెంతనుండుటకు నోఁచనైతిఁగదా? రామా!

కైక—ఇంతేల నా మీద-బంతంబుఁజూపఁగ
నెడఁబాయు బెడరే నె మిడుకంగ ||నిటు|| ౧

కౌస—సన్నుతాంగి విన్నవించు చున్నదాన నన్నుఁబ్రోవసరసము
తగునె సురచిరగతినీ కరుణవదలకే నిరతము ౨

కైక—మాటిమాటి కాటలానే పాటిరాని మాటలేల మగువరో
యిదియుం బగయనందగునే సొగపులవగలే తగదింక ౨

దశ—నా మనవివినవే కినుకవలదే వనజనయనా మనసునను-గొన
కొనియిఁక నే మనదలఁచిననీ పనివిడువఁగదే పణతిరో ౩

కైక—నా కకటచనునే వెకలిమనవుల్ వికటమతినే సుకరముగవిక-
లములగునా టకరచనలనిం దకు గుటిగొలుపగ బ్రకటము ౪

కౌస—సరసిజముఖినీ భరతునినిపుడే ధరణిబిలుపుమె వ్వారువలదనరీ-
చరితము శుభకర మతిసుఖ కరమగు నిరతము మదిమదిగను
గొని యెదమిఁక నరాళి శిరోజ కుమారు నరణ్య నివాస
విరోధ-మేల ౫

దశ—విలసితమతివై వెలసినసతికీ తులువతనమునీ కలవడఁదగునే
చెలియరో నిజముగ మననిఁక బలుదయ వలసిన ననునిటుబ్ర
దుకఁగఁ బనుపుము పలాశి విచార మిదేల విలోల విలోచ
నలాతినటె ౫

కైక—కొడుకు నకని నే నడిగినవరముల్ దుడుకు తనముగా నుడివెద
రకటా కొడుకును గొని యెద యడవులఁ బడియెద కడుముద
మడరఁగగఁడుకొని మనుఁడిఁక నెడందఁ గడింది వెడంగు
కడంగి యడంచు టిదేల ||యిటు|| ౬

చేతోభయ-మీతెలుఁగున-నీతాపము-నోతమ్ముఁడ
ఆతల్లుల-కాతండ్రికి-నే తెలుఁగదే

41. కైక—రాగము-శాహన-ఆదితాళము.

అయ్యోయి కేగతి-వియోగతాపము తాళఁగా నాశక్తి ॥ప॥
పాపబుద్ధినీవునన్నుఁ బాడుచేసితి
భూపమౌళితోడ నేను-బోవఁజాలనైనే-యయ్యో ౧

42. శత్రు—రాగము-హిందూస్తానితోడి ఆటతాళము.

తామసమాయె నేమని యింక-రాముని జూచువాఁడనో
యీతరి నింక భూతనుజాత-సీతమ గాంచఁ గూడనె
మాతయెంత పాతకియౌనొ-ప్రీతిదలంగనైవసగా॥

43. భర—రాగము సాలేరి-రూపక తాళము.

మనఁగలనే- ఆహా
ఆ-మనుజాధిపు రాముఁ జూడక ॥మన॥
వనభూమికిఁదనుఁబంపిన-ఘనపాపిని కైకకు
జనియించితినని రాముఁడు-నను నేఁడు సంగంబు జూచిన ॥మన॥ ౧

44. కౌసల్య—రాగము-ఆభోగి ఆదితాళము.

హా హాయిఁక నేదిదారి
ధరణీశ రాముని పురిఁబాయఁ జేసియు
భరతునినైన నను-బరికింపవైతివే ౧
ఆకైకకోరికఁ-జేకొంచు రాముని
లోకాభిరాముని-నాకానఁజేస్తివే॥ ౨

